

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 03 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# ఆత్మలకూ....ఉపాధి బిల్లులు..!

- మనుషులతోనే కాదు ఆత్మలతోనూ ఉపాధి పనులు చేయించిన ఉపాధి సిబ్బంది...!
- ధర్మవరం డివిజన్‌లో పర్యవేక్షణ లోపంతో అంతులేని అవినీతి...!
- మనుషులే కాదు.. ఆత్మలు కూడా ఉపాధి పనులుచేసి ఉపాధి కూలీ తీసుకున్నాయి.
- మనుషులతో పాటు చనిపోయిన వారి ఆత్మలకు కూడా ఉపాధి పనులు చూపించి బిల్లులు మంజూరు చేయించిన ఉపాధి సిబ్బంది మానవత్వం మరువరానిది



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు...

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి ప్రభాతవార్త**

ధర్మవరం రెవెన్యూ డివిజన్ లోని కొన్ని మండలాలలో ఉపాధి సిబ్బంది నిర్వాకం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వారి అవినీతిలీలలకు అంతులేకుండా పోయింది....పేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని అధికారులు, అధికార పార్టీ నాయకులు తమ జేబులు నింపుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కూలీలకు ఉపాధి కల్పిస్తుంటే. దీన్ని అవకాశంగా చేసుకొని కొందరు అవినీతి అధికారులు చనిపోయిన ఆత్మలకు కూడా ఉపాధి బిల్లులు పెట్టించి స్వాహా చేశారు. సామాజిక తనిఖీలు, టెక్నికల్ సిబ్బంది, మండల ప్రోగ్రాం అధికారులు, మండల అభివృద్ధి అధికారులు ఇలా పలు స్థాయిల్లో పనిచేస్తున్న అధికారులు కూడా పర్యవేక్షణ చేసినప్పటికీ చనిపోయిన వారి ఆత్మలకు బిల్లులు చేసి స్వాహా చేసిన ఘనత ఉపాధి సిబ్బందిది. ఉపాధి సిబ్బంది చేసిన ఘనకార్యాలు చూస్తే..... చెన్నేకొత్తపల్లి మండలంలో ఉపాధి హామీ అధికారులు మృతుల పేరిట నిధుల దారి మళ్లించారు. ఇదంతా సిబ్బంది కనుసన్నల్లోనే జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అక్రమాలపై డ్వామా ఉన్నతాధికారులకు తెల్సినప్పటికీ మిన్నకున్నట్లు విశ్వసనీయ సమాచారం . తూతూమంత్రంగా సామాజిక తనిఖీలు నిర్వహించి అక్రమాలు ఏమి జరగలేదని... కోట్ల రూపాయల పనులకు గాను రెండు లక్షల పైచిలుకు అవినీతి జరిగినట్టు తేల్చారు. మండలంలోని పులేటిపల్లి గ్రామానికి చెందిన ముత్తరాసి వెంకటరాముడు (జాబ్‌కార్డు నంబరు 10146) 2022 సంవత్సరంలోనే చనిపోయాడు. ఆయన ఉపాధి పనులకు హాజరైనట్లు మస్టర్లు తయారు చేశారు. వంద రోజులు పని చేసినట్లు చూపి ఆ బిల్లును స్వాహా చేశారు. ఇదే గ్రామంలో ఉండే సాగే వెంకటరామి రెడ్డి (జాబ్‌కార్డు నంబరు 10162) ఉపాధి కూలీగా ఉన్నారు. 2024 జూన్ లో మరణించగా జులై లో పనులకు హాజరైనట్టు మస్టర్ వేశి బిల్లులు మేశారు. అంతేకాకుండా మేడాపురంలో గ్రామంలో సైతం ఇలాంటి ఘటనలు నిర్వహించడమే కాకుండా పనులకు వెళ్లకుండా ఇళ్ల వద్ద ఉన్నవారికి, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉన్నవారికి వృద్ధులకు పిల్లలకు సైతం బిల్లులు మంజూరు చేసినట్టు అధికారుల వద్ద ఆధారాలు బయటపడ్డాయి. మేడాపురం గ్రామంలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్టు సామాజిక తనిఖీ బృందం గుర్తించడంతో వారిని మభ్య పెట్టేందుకు బంగపోయి బ్రతిమలాడి రెండు లక్షల పైచిలుకు వారికి లంచం సమర్పించినట్టు ఇక్కడ పనిచేసిన పర్యవేక్షణ అధికారి ఉన్నతాధికారుల వద్ద చెప్పుకొని వాపోయినట్టు సమాచారం. ఆధారాలు తమ వద్ద ఉన్నప్పటికీ అధికారులు మీనమేషాలు లెక్కించడం పలు విమర్శలకు తావిస్తోంది. మేడాపురం పంచాయతీ వ్యాప్తంగా రైతులు ఉద్యాన పంటలు పెద్దమొత్తంలో సాగు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని పండ్ల మొక్కల పంపిణీలోనూ చేతివాటం ప్రదర్శించారు ఉపాధి సిబ్బంది. రైతులకు పండ్ల మొక్కలు సరఫరా చేసినట్లు లెక్కలు రాసి జేబులు నింపుకొన్నారు . ఇదివరకే పండ్ల తోటలు సాగు చేస్తున్న స్థానిక నాయకుల పేరిట పండ్ల తోటలు మంజూరు చేశారు. ముందుగానే వారితో ఒప్పందం కుదుర్చుకుని వచ్చిన నిధుల్లో చెరోసగం పంచుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవంగా పండ్ల తోటలు సాగు చేసిన రైతులకు రావాల్సిన నిధుల్ని టెక్నికల్ అసిస్టెంట్ తన ఖాతాకు మళ్లించుకున్నాడు. సామాజిక తనిఖీలో ఈ తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఆడిట్ సిబ్బందికి పెద్ద మొత్తంలో ముట్టజెప్పినట్లు తెలిసింది . మేడపురం గ్రామంలో రంగస్వామి అనే వ్యక్తి ఒకేకుటుంబం లోనే ముగ్గురు వ్యక్తులకు పండ్ల మొక్కల సాగుకు నిధులు మంజూరు చేశారు. ధర్మవరం మండలం ఓబులనాయునపల్లి లో నరసమ్మ అనే వృద్ధురాలు చనిపోయి దాదాపు 4సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆమె పేరుతో జాబ్ కార్డు సృష్టించి నిధులు స్వాహా చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. ఇదే గ్రామంలోని చెరువులో ఒకే గుంతకి దాదాపు 13 సార్లు బిల్లు చేసినట్టు గ్రామస్తులు ఆధారాలతో సహా సామాజిక తనిఖీ బృం దానికి ఫిర్యాదు చేస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బత్తలపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి బెంగళూరులో విధులు నిర్వహిస్తుండగా అతని పేరుతో కూడా..

***పిడి విజయప్రసాద్ ఏమన్నారంటే....***

ఉపాధి హామీ పనులు పేద కూలీలకు సన్న కారు రైతుల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చుపెట్టి అమలు చేస్తోంది. ఇలాంటి సందర్భంలో ఉపాధి హామీ పనులలో అక్రమాలు జరిగినట్టుగాని, చనిపోయిన వారి పేర్లతో బిల్లులు పెట్టి డ్రా చేసినట్టు తమ దృష్టికి రాలేదని ఒకవేళ ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడి ఉంటే తప్పకుండా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయించి ప్రభుత్వ నిధులు రికవరీ చేయించడం జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్ వివరణ ఇచ్చారు.

# ఉరవకొండలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన..!

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సమస్యలు విన్నవించిన ప్రజలు







ఉరవకొండలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వినతిపత్రాలు స్వీకరించి సమస్యలు తెలుసుకొంటున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. నియోజకవర్గంలోని 5 మండలాల నుండే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి కూడా ప్రజలు, వివిధ సంఘాలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యలను ఓపిగ్గా తెలుసుకున్న మంత్రి ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతామని అర్జీదారులకు భరోసా ఇచ్చారు. వివిధ సమస్యలపై సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారన్నారు. ప్రతి సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా రమేష్ ఖాయం

- ఓటు వేసేందుకు వచ్చిన బాలయ్య



చైర్మన్ కానున్న రమేష్



బాలయ్యకు స్వాగతం చెబుతున్న ఆనంద్

**హిందూపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ నూతన చైర్మన్ ఎన్నిక సోమవారం జరగనున్న క్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన డి.ఇ.రమేష్ కుమార్ చైర్మన్ కావడం ఖాయం అనే చెప్పవచ్చు. 38 కౌన్సిల్ స్థానాల్లో తెలుగుదేశం నుంచి గెలిచినవారు 6 మంది మాత్రమే ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో హిందూపురంలో 13 మంది కౌన్సిలర్లు వైసీపీని వీడారు. చైర్ పర్సన్ పదవికి ఆరు నెలల కిందట ఇంద్రజ రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఎన్నిక జరుగుతుంది. ఎమ్మెల్యే, ఎంపీ ఎక్స్ అఫిషియో ఓటుతో కలిసి మొత్తం 23 మంది సభ్యుల బలం టిడిపికి ఉంది. మరోవైపు ప్రస్తుతం వైసీపీలో ఉన్న కౌన్సిలర్లు కొందరు ఓటింగ్ కు గైర్హాజరయ్యేందుకు కూడా ఏర్పాట్లు జరిగినట్లు సమాచారం. వైసీపీ తరఫున ప్రస్తుత చైర్మన్ గా ఉన్న బలరామిరెడ్డి స్థానంలో ఆ పార్టీకి చెందిన లక్ష్మీ మహేష్ గౌడ్ చైర్ పర్సన్ అభ్యర్థిగా వైసిపి బరిలో నిలిపింది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి నెరవేరేలా కనిపించడం లేదు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఆ పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ ఇక్కడే మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. కాగా ఎక్స్ అఫీషియ హోదాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం సాయంకాలం హిందూపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలయ్యకు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, భాస్కర్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు.

# గంజాయి మూలాలను దేగలా వేటాడుతోంది ఈగల్ టీం

- ఏపిని వైసిపి గంజాయి మయంగా మార్చేసింది - వి వైబ్ 10కె రన్‌లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా చైర్మన్ టిడిపి వరుణ్‌లు

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గతంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపిలోనే ఉండేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా కట్టడి చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సే నో టూ డ్రగ్స్ నినాదంతో అనంతపురం కోసం పరుగు పేరుతో ఆదివారం నగరంలో 10 కె రన్ నిర్వహించారు. వీ వైబ్ అధినేత్రి రాధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ చైర్మన్ రవినాయుడు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా చైర్మన్ టిడిపి వరుణ్‌లు హాజరయ్యారు. కలెక్టరేట్ వద్ద ఈ రన్‌ను శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, టిసి వరున్ ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందంతో వందల సంఖ్యలో యువత ఈ రన్‌లో పాల్గొన్నారు. సేవ్ టూ డ్రగ్స్ నినాదాలు చేస్తూ ఈ పరుగు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వంలో ఏ క ళాశాలలో చూసినా డ్రగ్స్ దొరికేదని రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేశారన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ.. అనంతపురంలో డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించాలన్నారు. డ్రగ్స్ గంజాయి కట్టడికి అనంతపురం యువత పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదపడుతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నార్కోటీం సభ్యులు, వి వైబ్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి, అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి బొమ్మినేని శివ, తెలుగు మహిళ నాయకురాళ్లు చరిత, మంజుల, తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్, ఓబుళనాయుడు, బెస్త అంజి, జయరాంనాయక్, పోతులయ్య, వేలూరు మారుతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ వివరాలతో పాటు సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు సర్వం సిద్ధం

- పరిశీలించిన డిఆర్‌ఓ, ఎస్.పి. 4>>

## కరుగుతున్న కొండలు.... పెరుగుతున్న మట్టి మాఫియా

# నీటి సంప్ నిర్మాణ నాణ్యతపై తలెత్తుతున్న ప్రశ్నలు..?!

- ధర, తక్కువ నాణ్యతగల సిమెంటు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు
- ఓపీసీ 53 గ్రేడ్ సిమెంట్ వినియోగించాలన్న నిబంధనలపై నీలి నీడలు
- క్వాలిటీ కంట్రోల్ అధికారులు తక్షణం స్పందించాలంటున్న ప్రజలు



ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ కార్యాలయం ఆవరణంలో నిర్మాణంలో వున్న 4 లక్షల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం గల సంప్



సంప్ సిమెంటు పనులు జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికిగాను స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న నీటి సంప్ నిర్మాణ నాణ్యతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంప్ నిర్మాణానికి ప్రాజెక్టు డీపీఆర్‌లో పొందుపర్చిన విధంగా ఓపీసీ (ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్) 53 గ్రేడ్ సిమెంటు వినియోగించకుండా తక్కువ ధర, తక్కువ నాణ్యత కల్గిన సిమెంటును వినియోగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతుండగా దీనివల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అనుభజ్ఞులు చెబుతున్నారు. దీనికి ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించి నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

వివరాల్లోకి వెళితే...జల్ జీవన్ మిషన్ నిధులు 21.54 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఉరవకొండ పట్టణంతోపాటు మండలంలోని 27 గ్రామాలకు తాగునీటి సరఫరా సదుపాయాన్ని 100శాతం ఎఫ్‌హెచ్‌టీసీలు, 55 ఎల్పీసీడీతో ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్, సంప్ ఇతరత్రా పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో ప్రధానమైన 4 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంగల సంప్ నిర్మాణం 16.35 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతోంది. అయితే సంప్ నిర్మాణ పనులు ఇప్పటికే 40శాతం దాకా పూర్తి కాగా పనుల నాణ్యతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రాజెక్టు డీపీఆర్‌లో పొందుపర్చిన విధంగా మంచి నాణ్యత కల్గిన ఓపీసీ 53 గ్రేడ్ సిమెంటును వినియోగించాల్సి ఉండగా నాణ్యత, ధర తక్కువ కల్గిన సిమెంటును వినియోగిస్తున్నారని ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తున్నాయి. పది కాలాలపాటు పట్టణ ప్రజలకు నీటిని అందించాల్సిన సంప్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా ప్రజాప్రతినిధులు దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేపట్టాలని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**క్యూబ్స్‌ను ల్యాబ్‌కు పంపి నాణ్యతపై నివేదికలు తెప్పించుకుంటాం :**

సంప్ నిర్మాణంకు సంబంధించిన కాంక్రీక్ క్యూబ్స్‌ను నాణ్యత పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపి నివేదికలు తెప్పించుకొని తగిన చర్యలు తీసుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్ అన్నారు. సంప్ నిర్మాణంలో వినియోగిస్తున్న సిమెంట్ నాణ్యతపై తలెత్తుతున్న విమర్శలపై 'ప్రభాతవార్త' డీఈఈ వివరణ కోరింది. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ రెడీమేడ్ కాంక్రీక్ మిక్సర్ (ఆర్‌సీఎం)తో వేసిన సంప్ ప్లాట్‌ఫామ్ క్యూబ్‌లను ఇదివరకే ల్యాబ్‌కు పంపామని, మిగిలిన పనులకు సంబంధించిన పనుల క్యూబ్‌లను కూడా నాణ్యత పరీక్షలకై ల్యాబ్‌కు పంపుతామని ఆమె వివరించారు.

# అజరామరం ఆ జ్ఞాపకం..! అ'పూర్వ'ం ఈ సమ్మేళనం..!

- 42 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు - 1981-82 ఏడాది పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక



మధుర జ్ఞాపకాన్ని మదిలో పదిలపరుచుకున్న పూర్వ విద్యార్థులు



మార్గదర్శకులైన గురువులకు మరవలేని సత్కారం





**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

యాడికి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆద్యంతం అందరినీ విశేషంగా అలరించింది. 1981-82 ఏడాదికి చెందిన పదో తరగతి విద్యార్థులు 42 ఏళ్ల తర్వాత తాము విద్యాబుద్ధులు నేర్చిన పాఠశాల ఆవరణంలో కలుసుకొని సందడి చేశారు. స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొనిఆప్యాయతలు పంచుకున్నారు. అక్షర జ్ఞానంతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన గురువులను పూలదారిలో నడిపిస్తూ స్వాగతంపలికారు. గురువులను వేదికపై ఆసీనులను చేసి వారి మార్గదర్శకాలు తమ జీవితాలను ఎలా ప్రభావితం చేశాయో, అవి తమ జీవితంలో ఎలా చెరగని ముద్ర వేశాయో ఒక్కొక్కరు నెమరు వేసుకుంటుంటే అటు ఉపాధ్యాయులు, ఇటు పూర్వ విద్యార్థులుఅమితాసక్తితో ఆలకిస్తూ ఆనాటి జ్ఞాపకాల్లో విహరించారు. యాడికిలోనే పుట్టి, ఈ పాఠశాలలోనే చదివి, ఈ పాఠశాలలోనేఉపాధ్యాయ వృత్తికి నాంది పలికి, ఇదే పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించి, ఇక్కడే పదవీ విరమణ పొందేమహద్భాగ్యం కలగడం తన అదృష్టమని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కరరెడ్డి పేర్కొన్నారు.ఆనాటి తమ గురువులువిజయ భాస్కరరెడ్డి, సుబ్బారెడ్డిలకు ఆత్మీయ సత్కారం అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగన్నతో పాటు పాఠశాలఅభివృద్ధికి తన సోదరుని ద్వారా సహకరిస్తున్న ఉపాధ్యాయుడు రవికుమార్‌లను కూడా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అనాధలు, అభాగ్యుల పార్థివ దేహాలను ఉచితంగా, సాంప్రదాయ బద్ధంగా మరుభూమికి తరలిస్తూ యాడికి మండలానికే తలమానికంగామారిన 'మే ఐ హెల్ప్‌యూ' ఫౌండేషన్ నిర్వహకులను ఈ పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా సన్మానించారు. వివిధ రాష్ట్రాల్లో విధి నిర్వహణలోభాగంగా ఎన్నో ఏళ్లుగా దూరంగా ఉంటూ నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకోవడం ఓ మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుందని పూర్వవిద్యార్థులు తమ సమ్మేళనాన్ని తమ చరవాణీల్లో బంధించుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనానికి నాంది పలికి ఎక్కువగా శ్రమించిన'వార్త' బ్యూరో ఇన్‌ఛార్జి భోగేశ్వరరెడ్డిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ ఆహ్వానితులైన శశిధర్, రామమోహన్, ఆనంద్, గంగాధర్, విజయభాస్కర్, గంగరాజు, నరసింహమూర్తి, వసంత, వనజ, నారమ్మ, లక్ష్మి, రాజేశ్వరి, స్వర్ణమంజుల తదితరులు పాఠశాలఅభివృద్ధికి తమ వంతు కృషిగా సాయమందిస్తామని హామీనిచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్నేహితులు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ నిష్క్రమించారు.

## ఈ రోడ్డు ముగిసేది ఎన్నడు....?



కోనాపురం దగ్గర కంకర వేసి వదిలేసిన కాంట్రాక్టర్

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రం నుండి యాటకల్లు వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టి నెలలు గడుస్తున్న పనులు పూర్తి కాకపోవడం వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కాంట్రాక్టర్ నెలకొక కిలోమీటర్ చొప్పున తారు రోడ్డు వేస్తూ మిగిలిన చోట కంకర పరిచి వదిలేశారు కంకర వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు కాంట్రాక్టర్ నెలకు ఒక కిలోమీటర్ చొప్పున తారు రోడ్డు వేయడంపై ప్రజల సహనం వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడు కాంట్రాక్టర్ తారు రోడ్డు వేయడంలో నాణ్యత పాటించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి అన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పనులు నత్త నడకన సాగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

**బొమ్మనహాల్, ఫిబ్రవరి 2 ప్రభాత వార్త**

బొమ్మనహాల్, మండలం, ఉంతకల్లు గ్రామ వాస్తవ్యులు, దేవరెడ్డి గారి నూతన గృహప్రవేశ , మరియు సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి . ఈ కార్యక్రమంలో, బొమ్మనహాల్ మండల కన్వీనర్ రామాంజనేయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు, వైసీపీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అనంత వెంకటరామిరెడ్డినీ కలిసిన బొమ్మనాల్ మండలం వైసిపి నాయకులు

**బొమ్మనహాల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన బొమ్మనాల్ మండల ఎంపీపీ యూ చంద్రశేఖర్ రెడ్డి ,బొమ్మనహాల్ మండలం వైయస్సార్ పార్టీ మాజీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి కలవడం జరిగినది.అనంత వెంకట్రామిరెడ్డి బొమ్మనహాళ్ మండలం గురించి పార్టీ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు పార్టీ విధానాల గురించి క్షుణ్ణంగా వివరించిన ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి మాజీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు.

## బోరంపల్లి గ్రామంలోమొక్కజొన్న పంట దగ్ధం

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 2 ప్రభాతవార్త**



మంటలను అదుపు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బోరం పల్లి గ్రామంలో తిప్పేస్వామి రైతు పొలంలో, శనివారం రాత్రి షాట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంటకు మంటలు సంభవించాయి , గమనించిన స్థానిక రైతులు వెంటనే కళ్యాణదుర్గం ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా గత కొద్దీ రోజుల నుండి ఫైర్ ఇంజన్ చెడిపోయిందని తెలిపారు, చెడిపోయిన ఫైర్ ఇంజన్ ని మరమ్మతులు చేపట్టడానికి వెళ్లిందని తెలిపారు , ప్రస్తుతం ఫైర్ ఇంజన్ రాయదుర్గం నుండి రావాల్సి ఉంది 40 కిలో మీటర్లు నుండి వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగే పరిస్థితి. ఇదే రోజున కంబదూరు మండలంలో అగ్ని ప్రమాదం మరియు కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో మొక్క జొన్న కు నిప్పు అంటుకోంది. కళ్యాణదుర్గం ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేస్తే రాయదుర్గం ఫైర్ స్టేషన్ కి చేయమన్నారు. రాయదుర్గం చేస్తే కంబదూరుకు వెళ్ళింది అన్నారు. వెంటనే బోరంపల్లి రైతులు కళ్యాణదుర్గం ఏడి గురురాజ్ కి ఫోన్ చేసి త్రీ పేస్ సప్లే ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా వెంటనే త్రీ పేస్ వదలడంతో చుట్టూ పక్కల రైతులు పది మంది కలిసి మోటార్ నీరుతోనే బిందలు పైపులుతో మంటలు అదుపుచేసి. అరటి పంట ను కాపాడుకోగలిగారు. ఈ సందర్భంగా స్పందించిన ఏడి గురురాజ్ కి ధన్యవాదములు తెలిపారు. బోరంపల్లి రైతులు.ఫైర్ ఇంజన్ ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విధీ కుక్క స్వైరవిహారంతో గాయపడిన చిన్నారులు..

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**





బీసీ కాలనీలో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు,వీధి కుక్కదాడిలో గాయపడిన చిన్నారి

మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో విధి కుక్క స్వైరవిహారంతో పలువురు చిన్నారులు తీవ్రంగా ఆదివారం గాయపడ్డారు. గ్రమస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని బీసీ కాలనీలో విధికుక్క విచ్చలవిడిగా తిరుగుతూ చిన్న పెద్ద తేడా లేకుండా కరుస్తున్నాయని ఆవేదన వ్యాక్తం చేశారు. వీది . కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధికుక్కలు దాడిచేశాయి. స్థానికులు గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చిన్నారులను వీధికుక్కలు కరవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. మల్లాపురం గ్రామంలో 500 పైగానే వీధికుక్కలు ఉన్నాయి వాటిని నివారణ చేయాలని గ్రామస్తులు వెడుకుంటున్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న వైకాపా ఇంచార్జీ ఈరలక్కప్ప

**గుడిబండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోపురుగుండు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కరినింగప్ప కూతురు నామకరణం కార్యక్రమంలో మడకశిర వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్,రంగదామప్ప తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని ఆశీర్వాదిస్తున్న ఈర లక్కప్ప

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న .... బండి

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

కళ్యాణం కమనీయం మీ వివాహ బంధం నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి సభ్యులతో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం ఆయన రాయదుర్గం పట్టణం మరియు రాయదుర్గం మండలంలోని కళ్యాణమండపం, నూతన వధూవరులను స్వగృహాల్లో జరిగిన పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో గోపులాపురం వారి పెళ్లి ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణం భంభంస్వామి కళ్యాణ వేదికలో జరిగిన రవికుమార్-జయశ్రీ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దపంతులను ఆశీర్వదించారు. అనంతరం రాయదుర్గం పట్టణంలోని నేషనల్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పాపసాని వారి పెళ్లిన పిలుపు మేరకు నూతన వధూవరులను సాయివర్ష-అభిషేక్‌రెడ్డిలను దీవించారు. రాయదుర్గం పట్టణంలోని కురిహిసెట్టి కళ్యాణ మండపంలో జరిగిన ఉపాద్యాయ వారి పెళ్లి పిలుపుమేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను సౌజన్య-రక్షిత్ అనంత్‌లకు అబినందనలు తెలిపారు. ఆయన ముందుగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మూడుముళ్లతో ఒక్కటైన మీరు వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్రం. సిపిఎం

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



సిపిఎం మండల కార్యదర్శి ఎస్.లోకేష్ ఫైల్‌ఫోటో

కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసిందని, కేంద్ర బిజెపి మరోసారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా నిరసన చేయాలని సిపిఎం పార్టీ పిలుపు ఇవ్వడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజు కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిరన్నారు. ఏపికి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించిందని, ప్రత్యేకహోదా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టిందని, విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదన్నారు. విశాఖ రైల్వేజోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్‌ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటి, సెంట్రల్ యూనివర్శిటి, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదనానరు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50కోట్లు కేటాయిస్తే ఈ సారి రూ.5,936కోట్లు కేటాయించిందని, అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదన్నారు. 55వేల కోట్లు తాజా అంచనాలకు 33వేల కోట్లు తగ్గిందని, నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గమని దీనిని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో ర్త్రాషానికి మొండిచేయి

### కోరి నాగరాజు సిపిఎం కార్యదర్శి..

**కణేకల్లు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి కోరి నాగరాజు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో రాష్ట్రానికి మెండి చేయి చూపించిందని కణేకల్లు సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బన్జట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసింది కేంద్ర బిజేపీ మరోసారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా నిరసన చేయాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందన్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టారన్నారు, ఏపికి కేంద్రం మళ్ళీ మొండి చేయి చూపించిందన్నారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టిందన్నారు. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదన్నారు. విశాఖ రైల్వేజోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐం, ట్రిపల్‌ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటి, సెంట్రల్ యూనివర్శిటి, దుగురాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధానికి నిర్మాణానికి నిధుల ఊసేలేదు, రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాల్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిచాలన్నారు, అయితే మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,295 కోట్లు కేటాయించిదన్నారు. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440కోట్లు ప్యాకేజీ ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.5,936కోట్లు కేటాయించిదన్నారు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33వేల కోట్లు తగ్గిందన్నారు, నిర్వాసితులకు కోత విధించటానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్ధం అన్నారు.

## దుర్గం దెబ్బ...గుత్తి కోట హడల్..

### ఆడపిల్లల మజాకా...




గెలుపిందిని క్రీడాకారిణిలు..

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** ఆదివారం జరిగిన అస్మిత ఫుట్‌బాల్ లీగ్ మ్యాచ్‌లో కళ్యాణదుర్గం మరియు గుత్తి టౌన్ మధ్య జరిగిన బీకర పోరు మ్యాచ్‌లో కళ్యాణదుర్గం 11గోల్స్‌తో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ కళ్యాణదుర్గం లో జరిగింది, ముఖ్యఅతిథిగా డాక్టర్ మచ్చున్న తనయుడు ఆర్థోపెడిక్ డాక్టర్ రాంబాబు వ శ జర య ు్యా ర ు. కళ్యాణదుర్గం మరియు గుత్తి టీమ్స్ ప్రోత్సహించడం జరిగింది, కళ్యాణదుర్గం అసోసియేషన్ ప్రెసిడెంట్ తులసి పోలీస్ డిపార్టమెంట్, సెక్రెటరీ రియాజ్, ఫుట్‌బాల్ కోచ్ మహేష్, వల్లాని బాలికలను అభినందిచారు

## ఏపీ ఎస్‌డబ్ల్యూటీప క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పయ్యావుల కేశవ్

### -మంత్రిను సన్మానించిన మహిళా ఉపాధ్యాయినులు




సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆవిష్కరించారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో క్యాలెండర్ల ఆవిష్కరణ జరుగగా మంత్రి పయ్యావుల కేశవ్‌ను మహిళా ఉపాధా యయినులు శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్‌డబ్ల్యూటీప రాష్ట్ర అధ్యక్షులు దాసరి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సింగాడి శోభామణి, మండల అధ్యక్షులు వి.డి.పద్మజ, ప్రధాన కార్యదర్శి, బాధ్యులు ఎం.లతాదేవి, ప్రతినిధులు విజయలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కడప రీజనల్ ఛైర్మెన్ పూల నాగరాజు

**రాయదుర్గం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



మహర్షి వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు కడప రీజనల్ ఛైర్మెన్ పూల నాగరాజు


నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల పరిధిలోని రంగచేడు గ్రామంలో నూతనంగా మహర్షి వాల్మీకి విగ్రహా విష్కరణ కార్యక్రమానికి ఏపిఎస్ఆర్‌టిసి రాయలసీమ(కడప) రీజనల్ జోనల్ ఛైర్మెన్ పూలనాగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగచేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ దాత పూల నాగరాజు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే రంగచేడు గ్రామంలో గ్రామసభ్యుల సహకారంతో శివాలయంలో పునర్ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దతు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్‌కై సంతకం..


### -చేతులు దులుపుకోవడానికి సంకేతం -ఓ కాంట్రాక్టర్ నిర్వాకం

### -ప్రమాదస్థితిలో ఉన్నా కనికరంలేని హృదయం-బాధితుడి సోదరుని ఆవేదన

**చిలమత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



కాంట్రాక్టర్ వ్రాసి ఇచ్చిన అగ్రిమెంట్ పత్రం, బ్రెయిన్ సర్జరీలో బాధితుడు సురేష్



కాంట్రాక్టర్‌కు అనుకూలంగా బాధితునిచే సంతకం చేయించుకున్న కాగితం

ఈ ఏడాది జనవరి 7వతేదీన కొడికొండ గ్రామంలో ఓ వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ పనులకై వెళ్లి ఫోల్ ఎక్కినపనిచేస్తుండగా యువకార్మికుడు సురేష్ ఫోల్‌పై నుండి కిందపడి తీవ్ర విద్యుత్‌ఘాతానికి గురయ్యాడు. ఈ విషయంపై అప్పట్లోనే వార్త పత్రికలో కథనం ప్రచురితమైంది. అప్పటికప్పుడు బాగోగులు చూస్తానని వైద్యఖర్చులు చూస్తానని జీవనాధారంకు భరోసా కల్పిస్తానని చెప్పిన కాంట్రాక్టర్ నేడు చేతులు దులుపుకునే పనికి సంకేతం ఇస్తూ గాయపడిన సురేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో ఆపరేషన్ చేయాలంటే సంతకం పెట్టాలని ఓ తెల్లకాగితంపై బాధితుని వద్ద సంతకం చేయించుకున్న కాంట్రాక్టర్ చేతులు దులుపునేందుకు అవతారం ఎత్తాడని బాధితుని సోదరుడు సతీష్, అతని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏకంగా బాధితుడు సురేష్ సంతకం చేసిన కాగితంలో కాంట్రాక్టర్‌కు అనుకూలంగా సమాచారం టైప్ చేయించుకుని సంతకం పెట్టిన కాగితాలను ఆ శాఖ ఉన్నతాధికారులను ఇతను పంపడం సంతకం ఎందుకు పెట్టావని బాధితున్ని తల్లిదండ్రులు ప్రశ్నించగా ఆపరేషన్ కోసం పెట్టమంటే పెట్టానని బాధితుడు చెప్పడం ఆ తరువాత బాధితుని సోదరుడు సతీష్ విషయం తెలుసుకుని ఎందుకు ఇలాంటి పనిచేశావని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా సమాచారం ఇవ్వకపోవడం, ఫోన్లు ఎత్తకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళతానని సతీష్ తెలిపారు. ఎన్‌టిఆర్ ఆరోగ్య పథకం కింద 60 వేల రూపాయల క్లైం అయిందని తలకు దాదాపు 3 సర్జరీలు జరగాల్సిన తరుణంలో కాంట్రాక్టర్ ఉడాయించేందుకు ప్రయత్నిస్తున్నాడని సతీష్ ఆరోపించాడు. మతలబేంటంటే ప్రమాదం జరిగినా కొద్ది రోజుల తరువాత జనవరి నెలలోనే బాధితుని సోదరుడు సతీష్ వద్ద బాధితుని తల్లిదండ్రుల పేరిట కాంట్రాక్టర్ ఖర్చు నేనే భరిస్తానని భరోసా ఇస్తూ నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంప్‌పై సంతకాలు చేస్తూ కాంట్రాక్టరే స్వయంగా ఒప్పంద ఖరారునామా వ్రాయించి వారి తల్లిదండ్రులు, సోదరునికి కాంట్రాక్టరే ఇచ్చాడు. ఈ తరుణంలో ఉన్నతాధికారుల నుండి చర్యలకు గురికాకుండా కాంట్రాక్ట్ లైసెన్స్ ఎక్కడ రద్దు చేస్తారేమోనని ముందుగానే ప్లాన్ చేసి సంతకాలు చేయించుకుని ఇలా కూలిగా వచ్చి గాయపడిన సురేష్ బ్రతుకుతో కాంట్రాక్టర్ చలగాటమాడుతున్నాడని బాధితుని అన్న సతీష్ మొరపెట్టుకున్నారు. ఈ విషయాన్ని అప్పట్లో బయటకు పొక్కకుండా కాంట్రాక్టర్ జాగ్రత్త పడినా సగటు సామాన్య యువ కార్మికుని ప్రమాద తీరు అధికంగా వుండడంతో వార్త పత్రికలో మాత్రమే ప్రచురించడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధితుని ఆరోగ్యంపై తక్షణమే స్పందించి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కాంట్రాక్టర్‌పై విచారణ చేపట్టి సంతకాలు ఎందుకు చేయించుకున్నాడో విచారించాలని సతీష్ కోరుతున్నాడు.

## గోరంట్ల టు హైదరాబాద్ కొత్త ఆర్టీసి బస్సు ప్రారంభం

**గోరంట్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గోరంట్ల మండల కేంద్రం నుండి హైదరాబాద్‌కు నూతన సూపర్ లగ్జరీ ఆర్టీసి బస్సును ఆదివారం గోరంట్ల నుండి ప్రారంభించారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి సవితమ్మ చేతుల మీదుగా పెనుకొండలో నూతన బస్సుల సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ బస్సు ఆదివారం రాత్రి 7.30 గంటలకు గోరంట్ల నుండి బయలుదేరి సోమవారం ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుటుందని తెలిపారు. ప్రధానంగా గోరంట్ల మండలంలోని నాసన్, బెల్ పరిశ్రమల ఉద్యోగులు, గోరంట్ల ప్రాంత ప్రజలకు, కియా పరిశ్రమ ఉద్యోగులకు హైదరాబాద్‌కు రాకపోకలు సౌకర్యవంతంగా వుండాలన్న ఉద్దేశ్యంతో నూతన బస్సు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. గోరంట్ల మండల కేంద్రం నుండి ఇప్పటి వరకు హైదరాబాద్‌కు ఆర్టీసి బస్సు లేకపోయింది. ప్రస్తుతం నూతన ఆర్టీసి బస్సు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గోరంట్ల నుండి ప్రారంభమవుతున్న బస్సు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ..

**కణేకల్లు. ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

కణేకల్లు మండలన జక్కలవడికి గ్రామంలో జరిగిన పెళ్ళి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు, నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో మీ దాంపత్య జీవితం అన్యోన్యంగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండలం కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘం ప్రెసిడెంట్ బీటి రమేష్, హనుమంతప్ప, ఎర్రిస్వామిరెడ్డి, కవిట్టు మాబు, బెనకల్ రమేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడులో వెలసిన శ్రీబొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 6 నుండి 14వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణోత్సవం 12న రథోత్సవం జరగనుంది. ఆంధ్ర, కర్ణాటక తదితర ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు ఉత్సవాలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి నాయకులు చిన్నరెడ్డియాదవ్, దేగ మద్దిలేటి, రంగస్వామి రెడ్డి యాదవ్, దేవస్థానం అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలు

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



పశ్నాపత్రాలను గేట్స్ కరస్పాండెంట్ విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని శ్రీసాయి జూనియర్ కళాశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న ఆందోళన తొలగిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరంగారెడ్డి, కాంతరెడ్డి, కెఎస్‌కె సునీల్‌కుమార్, నవీన్‌యాదవ్, బాలాజీ, సాయి, జిలాన్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మరోసారి అన్యాయం

### -బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

**గుంతకల్లు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**




నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి మరోసారి అన్యా యం జరిగిందని సిపిఎం నాయకులు అన్నారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యవర్గసభ్యులు జగ్గలి రమేష్, సాకే నాగరాజు మాట్లాడుతూ ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్యాకేజీ, సెంట్రల్ యూనివర్సిటీ, విశాఖరైల్వేజోన్ వంటి అంశాలను పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. కూటమి నాయకుల విజ్ఞప్తులను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్రబాబు, సాబీర్, చంద్ర, ఓబులేసు, సూరి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో పోలవరానికి అన్యాయం

### -రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ మాజీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు టిసి నారాయణరెడ్డి

**గుంతకల్లు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న టిసి నారాయణరెడ్డి

కేంద్రనప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ మాజీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు టిసి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పోలవరానికి సవరించిన నిధులు 30,496.95 కోట్లు కాగా బడ్జెట్‌లో కేటాయించింది కేవలం 5936 కోట్లు మాత్రమేనన్నారు. మిగతా 20 వేల కోట్లు కేటాయించి పోలవరాన్ని అందుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ ఎత్తు 45 మీటర్లు వుండగా 41.05 మీటర్లకు కుదించడం దారుణమని పేర్కొన్నారు. అలాగే హంద్రీనీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. ప్రధానంగా ప్రత్యేక హోదా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్యాకేజీ వంటి అంశాలు ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయాలపై అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి కేంద్రాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు.

# హామీలు ఇచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి తెలియదా

- కేంద్రంలో భాగస్వామ్యంలో నిధులు కేటాయింపులో వైఫల్యం
- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది
- 5న జరిగే ఫీజు పోరును జయప్రదం చేయండి : తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కూటమి నేతలు అధికారంలోకి రావడానికి ఆచరణ కాని హామీలను ఇచ్చి.. నేడు ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారని హామీలు ఇచ్చే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా చంద్రబాబు అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను ఊరించి నేడు సంపద సృష్టించిన తర్వాత పథకాలు ఇస్తామని చెబుతుండటం సరైంది కాదన్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందే రాష్ట్రం రూ.14 లక్షల కోట్లు అప్పుల్లో ఉందని, ఒక పత్రికల్లో రాయించారని, రూ.12.5 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని, పురందేశ్వరితో చెప్పించారని, చంద్రబాబు సైతం రూ.10 లక్షల కోట్లు రాష్ట్ర అప్పులు ఉన్నాయని చెప్పారన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చే సమయానికే రాష్ట్రం అప్పుల్లో ఉందన్న వాస్తవం చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. వాస్తవానికి రూ.6.13 లక్షల కోట్లు మాత్రమే అప్పులు ఉన్నట్లు అధికారులే ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో స్పష్టం చేశారన్నారు. కేంద్రంలో భాగస్వామ్యంగా ఉన్న టిడిపి నిధుల కోసం కేంద్రాన్ని ఎందుకు డిమాండ్ చేయలేకపోతోందని ఆయన ప్రశ్నించారు. హామీలు అమలు కాకుంటే కాలర్ పట్టుకోవాలంటూ నాడు లోకేష్ చెప్పారని, నేడు ఎవరి కాలర్ పట్టుకోవాలని ఆయన ప్రశ్నించారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి అందించి అండగా నిలిచారని, నేడు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 5న నిర్వహించే ఫీజు పోరు ధర్నాకి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పలు అనుబంధ సంఘాల నాయకులు, అధ్యక్షులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే మహిళా ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి విజయలక్ష్మి, రాష్ట్రప్రధాన కార్యదర్శి సింగాడి శోభామణి ఆధ్వర్యంలో ముద్రించిన 2025నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆదివారం రాష్ట్ర ఆర్థిక, పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మహిళ టీచర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు విడి.పద్మజ, మండల ప్రధాన కార్యదర్శి లతాదేవి, యమ్.విజయలక్ష్మి, భారతి, మహిళ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# సేవాదృక్పదమే మా లక్ష్యం




దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**పామిడి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**

సేవాదృక్పదమే మా లక్ష్యం అని ఎదురూరు చంద్రబాబు, కాశేపల్లి కంబగిరిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం గ్రామం నందు ఆదివారం స్థలదాతలు ఎదురూరు చంద్రబాబు, కాశేపల్లి కంబగిరిరెడ్డి శిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. గ్రామానికి చెందిన సునీల్‌రెడ్డి సేవాదృక్పందంతో ముందుకెళ్తే పరమాత్ముని కృఫ మనపై ఉంటుంద న్నారు. ఇక్కడ శిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణం జరుగుతుండటం శుభపరిణామం అంటూ మావంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, భక్తాదులు కత్రిమల సుబ్బు, రంగస్వామి, రామాంజనేయులు, మధు, మారుతీ, రాము, రోగన్న, లక్ష్మన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్ఇఎఫ్) జిల్లా ప్రెసిడెంట్‌గా టి.రాజారమేష్



నూతన కమిటీ సభ్యులు

**అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

జిల్లా రిజర్వేషన్ ఎంప్లాయీస్ అసోషియేషన్‌ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లాలో ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాయలసీమ కమిటీ, జిల్లా కమిటీని ఆర్‌పిఎస్, ఆర్ఇఎఫ్ వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు, ఆర్ఇఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆర్.నారాయణనాయక్, ప్రకటించడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా టి.రాజారమేష్, కో కన్వీనర్లుగా రాష్ట్ర కో కన్వీనర్‌గా జి.శ్రీనివాసులు, మ గ్రిస్వామి, మావిటి శ్రీరాములు, రాయలసీమ కో కన్వీనర్ డి.వరదరాజులు, జిల్లా కో కన్వీనర్ స్వరూప్‌లను సమావేశంలో ఏకగ్రీవంగా నియమించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య నేతలు, ఆర్‌పిఎస్ యువత రాష్ట్ర అధ్యక్షులు జి.వి.ఉజ్వల్, ఈశ్వరయ్య, కె.ఎన్ మూర్తి ఆడిటర్, వాజిద్ బాషా పాల్గొన్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లాలో రిజర్వేషన్ ఉద్యోగుల కమిటీల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# శాప్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన శిరిశాల రాంబాబు

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**



శాప్ కమిటీ చైర్మన్ ను రవి నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శిరిశాల రాంబాబు

అనంతపురం జిల్లాకు విచ్చేసిన శాప్ కమిటీ చైర్మన్ అలిమిని రవి నాయుడును ఆదివారం అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమక్షంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

# సకల జనులు సుభిక్షంగా ఉండాలి



హోమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యలు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

లోక కళ్యాణ్ అర్థం చేయు ఈ మహాయజ్ఞం వలన సకల జనులు సుభిక్షంగా ఉండాలని శ్రీ పరమపిత శ్రీ వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీ యోగిముక్తేశ్వరి అన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కెకె అగ్రహారం పంచాయితీ పరిదిలోని సంజీవపురం గ్రామ సమీపంలో ఆశ్రమం నందు గురువుగారి 14వ వార్షికోత్సవం సందర్భంగా 109 మంది దంపతులతో,109 హోమాల తోటి పరమ సంస్థానం వ్యవస్థాపక అధ్యక్షులరాలు ఆధ్వర్యంలో మాతాజీ, శ్రీయోగిముక్తేశ్వరి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అథితులుగా ఏఎస్‌పి మల్లికార్జునవర్మ,రిటైర్డ్ జాయింట్‌కలెక్టర్ వెంకటేశ్వర్లు,అడ్వకేట్లు పద్మజ, పాల్గొన్నారు. ఈ సందర్భంగ వక్తలు మాట్లడుతూ పరమ పిత శ్రీ వెంకట రమణాచార్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయు సేవలను కొనియాడారు. సంస్థ ద్వార బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎన్నోసేవలు అందిస్తున్నారని కొనియాడారు.సమస్త జనులు సకల జీవులకు సేవ చేయుట వలన మోక్ష సాధనను ఆ పరబ్రహ్మం కృపకు పాత్రులుకావాలన్నారు.ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు వైస్‌చైర్మన్ అశోకుమార్,కార్యదర్శి రామాంజనేయచారి,ఉప కార్యదర్శి మల్లికార్జున, ట్రెజరర్ నాగభూషణ,కన్వీనర్ మణిదాన,ఏడి రఘు,ఏఈ నీలకంఠం, శిష్య బృందం తదితిరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శనలు నిర్వహణ

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 02ప్రభాతవార్త**



నృత్యం చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయితీలో గల శిల్పారామంలో సంస్కృతీ సంప్రదాయాల సమాహారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నృత్య కళా కేంద్రం, నృత్య గురువు, సంధ్యామూర్తి వారి శిష్య బృందంచే సాయంకాలం 5గంటల నుంచి 7 గంటల వరకు భరతనాట్య నృత్య ప్రదర్శనాల కార్యక్రమాలు ఖి నిర్వహించడం జరిగిందని ఈ నృత్య కార్యక్రమాలు చేసినవారు పుష్పాంజలి, గజ వదన, ఇదిగో భద్రాద్రి, గోవింద గోవింద అని కొలువరో, వినరో భాగ్యము విష్ణు కథ, నగుమోము, గుమ్మని ఏది శృతి, నమామి, దింతన ధిరణ. నృత్య కళాకారులు నితీష, నివాస్ని, భార్గవి, దీక్షిత, హర్షవర్ణ, మాన్విత, వైష్ణవి, హిమ వర్ష, మేఘన, వేదాన్విత, దర్శిని, హిమ శ్రీ ముత్య ప్రదర్శనలు జరిగిందని శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.క్రిష్ణప్రసాద్ తెలిపారు.

# శివకృష్ణ ట్రస్ట్ భూమిపూజ కార్యక్రమం



ట్రస్ట్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**నార్పల, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

నార్పల మండల కేంద్రంలో ఆదివారం శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు శివకృష్ణ చౌదరి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలందించేందుకు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యాక్రమంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు మెల్లంపూటి సూర్యప్రకాష్, ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు లగినేని నాగరాజు,బాబా ఫకృద్దీన్, శాంతప్రకాష్ రెడ్డి,పసుపు లేటి లక్ష్మీనారాయణ, సామాజిక కార్యకర్తలు ఈడిగ శ్రీధర్,బుడెన్ ఖాన్, ఇండ్ల రంగనాథ్,విశ్వనాథ్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతి నిధులు చామలూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.శంకుస్థాపన అనంతరం హాజరైన అతిథులు శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రశంసించడంతో పాటు, సమాజంలో మరింత సేవలందించేందుకు కార్యాలయం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకుందాం



మాట్లాడుతున్న సాకే హరి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో జేఏసి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సాకే హరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర ఇశ చామలూరు రాజగోపాల్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సాకే చిరంజీవి, ఓపిడిఆర్ నాయకులు జిసి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం



ఆపస్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం, వసంత పంచమి, అహల్యభాయ్ హోల్కర్ జయంతి వేడుకలు ఆపస్ జిల్లా కార్యాలయం (కోర్టు రోడ్డు, అనంతపురం)లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యా దాయిని అయిన సరస్వతి పుట్టిన రోజును వసంత పంచమిగా జరుపుకుంటామని ఈ రోజు నుంచి వసంత రుతువు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్‌పి నాయుడు, జిల్లా కార్యదర్శిలు ఆదిశేషు, రమేష్, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదరాజులు, చిక్కీరప్ప, వెంకటేషులు, పోతులయ్య, వీర ఓబులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలు భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

కోర్ట్ రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మాఘమాసము ప్రారంభంలో వచ్చే పంచమి రోజున మనము సరస్వతి దేవి జన్మదినమని బ్రహ్మ పురాణం ప్రకారం చదువుల తల్లి సరస్వతి దేవి ఆ రోజునే జన్మించిందని ఆ రోజున పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేసినట్లైతే మంచి ఉన్నత విద్యా వంతులు నమ్మకం చాలా మంది తల్లిదండ్రులలో ఉంది. అందుకే ఆ రోజునే చాలా మంది పిల్లలకి అక్షరాభ్యాసం కూడా చేయిస్తారు. ఇది ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా పాటిస్తారు. ఈ రోజున అన్నప్రాసనకి అక్షరాభ్యాసానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ తబస్సుం అకాడమిక్ కో ఆర్డినేటర్ ఇర్షాద్ ఏఓ గోపాల్, డీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు ప్రైమరీ భారతి, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బొగ్గులబట్టీలు

-వృక్షో రక్షతి రక్షితః మచ్చుక కానరాని వైనం

-తూతూ మంత్రంగా అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ



బొగ్గులబట్టీలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో బొగ్గుల బట్టీలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ప్రకృతి సంపదైన వృక్షాలను నేలకూల్చి సంబంధిత బొగ్గు బట్టిదారులు తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారు. సంబంధిత అధికారులు, అటవీశాఖ అధికారులు అవగాహన సదస్సుల పేరిట ప్రజలను సమావేశపరిచి మొక్కల గురించి వృక్షాల గురించి ఏ పర్యావరణ దినోత్సవం నాడో మరో స్వచ్ఛభారత్ నాడో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి తమ విధులు బహు బాగుగా నిర్వహిస్తున్నామని ఉన్నతాధికారులకు సమాచారం చేర వేస్తుంటారు. కానీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరబడిందనే పర్యావరణ ప్రేమికులు బాహటంగానే ఆడిపోసుకుంటున్నారు. అధికారులకు ముట్టాల్సింది ముట్టింది అందుకనే మండల వ్యాప్తంగా ఇలాంటి బొగ్గు బట్టీలు వెలుస్తున్నాయని బాహటంగానే ప్రజలు చర్చించుకోవడం విశేషం, ఇప్పటికైనా ఉన్నతాధికారులు మండలంలో పర్యటిస్తే క్షేత్రస్థాయి సిబ్బందిలో చలనం వస్తుందని ప్రకృతి ప్రేమికులు బాహటంగానే చర్చించుకోవడం మరో విశేషం.

# గంజాయి స్వాధీనం

**అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో జేఎన్టీయూ వద్ద శికారి విజయ్ అనే వ్యక్తి నుండి 200 గ్రాముల ఎండు గంజాయిని ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో గంజాయి రవాణా జరుగుతోందని సమాచారంతో నిందితుడిని వలపన్ని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు గంజాయి నిందితుడికి వద్దకు ఎలా చేరిందనే సమాచారం సేకరిస్తున్నామని అతడిని రిమాండ్ కి పంపామని సీఐ తెలిపారు. మరో కేసులో ఆత్మకూరు మండలం గోరి దిండ్ల తండాలో అక్రమంగా నిలువ ఉంచిన 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి నాటు సారాయి తయారీదారులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.ఈ దాడుల్లో సిఐ సత్యనారాయణ, ఎన్ఫోర్స్మెంట్స్ సీఐ సునంద, ఎస్సైలు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్ , కృష్ణా రెడ్డి మరియు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు

# శాప్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాప్ కమిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడుని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో క్రీడల అభివృద్ధిపై చేపట్టబోయే పలు అంశాలను చర్చించినట్లు నేతలు తెలిపారు.

# ఘనంగా వసంత పంచమి

**యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వసంతపంచమిని పురస్కరించుకుని నిర్వాహకులు చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి అనంతరం పుస్తకములు, పెన్నులు అందచేశారు. దాదాపు 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యాడికి ఆర్యవైశ్య సంఘం వాసవి కన్యకాపరమేశ్వరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.



# నార్పలలో బీజేపీ కార్యాలయం ప్రారంభం

- పార్టీ బలోపేతంపై నేతల దృష్టి

**నార్పల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**



బీజేపీ కార్యాలయం ప్రారంభిస్తున్న దృశ్యం

నార్పల మండల కేంద్రంలోని దుగుమర్రి రోడ్డు వద్ద భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యాలయాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అధికారికంగా ప్రారంభించారు.బీజేపీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,కొత్త కార్యాలయం కార్యకర్తలకు మరింత ప్రేరణనిస్తుందని, పార్టీ బలోపేతానికి తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,టీడీపీ నాయకుడు ఆకుల బాబు, జనసేన నాయకులు గంజి కుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం,పార్టీ కార్యాలయం నుండి తిక్కయ్యస్వామి దేవాలయం వరకు బీజేపీ నేతలు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దామోదర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివ శంకర్,రజక డైరెక్టర్ రామాంజనేయులు,కో కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, బిజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్, గంగ రాజేష్,మిట్ట రాజా, గంగాధర,కాశీ విశ్వనాథ్, అయ్యప్ప,బికేయస్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, శింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి,పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బారాయు డు,కుందు శ్రీనివాసుల రెడ్డి,రామాంజి యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ఛాంపియన్స్



ఆంధ్రా ఛాంపియన్స్

**అనంతపురం క్లాక్‌టవర్,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త**

ఆర్.వి.వి.కె మెమోరియల్ సౌత్ జోన్ వెటరన్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రా విజేతగా నలచింది.స్పోర్ట్స్ విలేజ్ ఆంధ్రా వర్సెస్ తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలచి తమిళనాడు ఫీల్డ్‌ను ఎంచుకుంది.ఆంధ్రా వెటరన్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసింది.తమిళనాడు జట్టు 19.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది.ఆంధ్రా 82 పరుగుల తేడాతో విజయం సాధించింది.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సిహెచ్ సందీప్. టోర్నమెంట్ బెస్ట్ బ్యాటర్ ఎస్‌పి.నాథన్(తమిళనాడు),బెస్ట్ బౌలర్ సురేష్ బాబు(తమిళనాడు),ఉత్తమ వికెట్ కీపర్ ఆర్ఎల్‌వి.ప్రసాద్ (ఆంధ్రా),ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ ఎస్.ఎస్.భరత్ కుమార్ (ఆంధ్రా).ఈ కార్యక్రమంలో పి.ప్రసన్న కుమార్,ఏసిఏ అపెక్స్ సభ్యుడు,ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి,ఏడిసిఏ ప్రెసిడెంట్ పిఎస్.ప్రకాష్ రెడ్డి,వి.భీమలింగారెడ్డి ఇంఛార్జ్ కార్యదర్శి,పి.కె.సాగర్ చౌదరి అడ్మిన్ మేనేజర్,ఏసిఏ సౌత్ జోన్,నాగప్ప ఆర్డిటీ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు వెటరన్ క్రికెటర్ అనంతపురం,ఆర్.క్రిష్ణమోహన్ ప్రెసిడెంట్,వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రా,ఎన్,మధుకర్,వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఏసి కార్యదర్శి,వివిఎస్.పటేల్ ఉపాధ్యక్షులు,సభ్యులు కె.ఎస్.నగేష్, ఆర్.ఎస్.ఆర్.మూర్తి, ఏడిసిఏ కోశాధికారి షబ్బీర్ అహమ్మద్,సభ్యులు టీవి.చంద్రమోహన్‌రెడ్డి,సీనియర్ క్రీడాకారులు కమలాకర్ నాయుడు,సి.వెంకటేస్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మొండిపోగుల ఎరిస్వామి

**శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌తో సామాజిక ఉద్యమనేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వేల గొంతులతో మాదిగల భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగలు, మాదిగల ఉప కులాలు, అనుబంధ సంఘాలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలి రావాలని ఎమ్మార్పిఎస్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండిపోగుల ఎరిస్వామి పేర్కొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक Union Bank of India)
రీజనల్ కార్యాలయము, అనంతపురము

**బంగారు నగల వేలం ప్రకటన** వేలం తేది:07.02.2025


| క్రసం | ఖాతానెంబరు | ఖాతాదారుని పేరు | బరువు గ్రా॥ |
|---|---|---|---|
| | | **గుత్తి శాఖ** | |
| 1. | 017016540005049 | **బి. ఆదినారాయణ**, తండ్రి: నెట్టికల్లు, డోర్.నెం.2/240, ఎస్.సి కాలని, బేతాపల్లి, గుత్తి-515402 | 11.50 |
| | | **బాలాజిసర్కిల్ శాఖ, హిందూపురము** | |
| 2. | 020216540006043 | **ఎస్.వినయ్‌కుమార్**, డోర్.నెం.13-15-278, ఎదుగూరుఅక్కమ్మగార్ల గుడి దగ్గర, విద్యానగర్, హిందూపురము-515201 | 78.70 |
| 3. | 020216540005807 | **ఇ. శ్రావణి**, డోర్.నెం.3/212, కొడిగనహళ్ళి, హిందూపురము-515212 | 18.80 |
| 4. | 020216540006019 | **చాకలి ఆదినారాయణ**, డోర్.నెం.5/11/366, రహమత్‌పూర్, హిందూపురము-515201 | 23.50 |
| 5. | 020216630000188 | **చాకలి ఆదినారాయణ**, డోర్.నెం.5/11/366, రహమత్‌పూర్, హిందూపురము-515202 | 12.00 |
| | | **న్యూటౌన్ శాఖ, అనంతపురము** | |
| 6. | 038516540000502 | **షేక్‌మస్తాన్‌వలి**, తండ్రి: ఎస్.అబ్దుల్లా, డోర్.నెం.4/472,పాపంపేట, కళ్యాణదుర్గం రోడ్డు అనంతపురము-515002 | 20.80 |
| | | **పామిడి శాఖ** | |
| 7. | 042216540009401 | **కంచం సుధాకర్**, అనుంపల్లి పామిడి-515775, | 69.00 |
| 8. | 042216540008405 | **గంజర్ల గురుస్వామి**, డోర్.నెం.1/301/30, అనుంపల్లి, పామిడి-515775. | 39.90 |
| 9. | 042216540001830 | **మొండ్ల సావిత్రమ్మ**, భర్త:శంకరయ్య,డోర్.నెం.3/190, బుజగారి వీధి, పామిడి-515775 | 19.00 |
| | | **తలుపుల శాఖ** | |
| 10. | 057016540007810 | **సయ్యద్ అఫ్జల్‌బాషా**, తండ్రి:రహ్మతుల్ల బాషా,డోర్.నెం.9/61, మెయిన్‌రోడ్డు, తలుపుల-515581 | 61.40 |
| 11. | 057016540007811 | **సయ్యద్ అఫ్జల్‌బాషా**, తండ్రి:రహ్మతుల్ల బాషా,డోర్.నెం.9/61, మెయిన్‌రోడ్డు, తలుపుల-515581 | 53.60 |
| | | **కణేకల్ శాఖ** | |
| 12. | 080216540006994 | **కురబ సిద్దమ్మ**, భర్త:కురబ బసప్ప, డోర్.నెం 1/84, బి.సి.కాలని, మాల్యం, కణేకల్-515871బి | 19.80 |
| | | **పెనుకొండ శాఖ** | |
| 13. | 090216540005474 | **వి.లక్ష్మి**, భర్త:ఎఫ్.వి. జయప్రకాష్, డోర్.నెం 1/238/సి, వజ్రాలపేట, పెనుకొండ-515110 | 76.00 |
| | | **జార్జిపేట శాఖ** | |
| 14. | 128516540005509 | **గోగుల సుబ్బరాజు**, తండ్రి: గోగుల గంగులప్ప, డోర్.నెం 1/167, ముత్యాలమ్మకాలని,అనంతపురము | 33.80 |
| 15. | 128516540005508 | **గోగుల సుబ్బరాజు**, తండ్రి: గోగుల గంగులప్ప, డోర్.నెం 1/167, ముత్యాలమ్మకాలని,అనంతపురము | 24.80 |
| | | **అంజుమన్ స్ట్రీట్, గుంతకల్ శాఖ** | |
| 16. | 309026540002157 | **కె. బద్రినాథ్**, డోర్.నెం.18/323, రాజేంద్రనగర్, గుంతకల్-515801. | 14.00 |
| | | **మెయిన్‌రోడ్డు శాఖ, గుంతకల్** | |
| 17. | 773206540017921 | **కురవ భాస్కర్**, తండ్రి: కె. రాజగోపాల్, డోర్.నెం.2/6, బంతనహల్, కర్నూలు-518396. | 75.00 |
| 18. | 773206540014047 | **అంచి భీమలింగ**, తండ్రి: ఎ. పెద్ద తిప్పయ్య డోర్.నెం.1/26, హంచనహల్, అనంతపురము. | 33.00 |
| 19. | 773206540017746 | **ఖాజీపురము మల్లమ్మ, భర్త: కె. సుధాకర్ రెడ్డి**, ఖాజీపురము, గుంతకల్-518396 | 22.00 |
| | | **ముదిగుబ్బ శాఖ** | |
| 20. | 185416540009290 | **వసుపులేటి ఓబులమ్మ**, భర్త: పసుపులేటి రామక్రిష్ణప్ప డోర్.నెం.1/666, ముదిగుబ్బ-515511 | 39.20 |
| 21. | 185416540009291 | **వసుపులేటి ఓబులమ్మ**, భర్త: పసుపులేటి రామక్రిష్ణప్ప డోర్.నెం.1/666, ముదిగుబ్బ-515511 | 27.50 |

గమనిక: ఎటువంటి కారణం తెలుపకనే వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.వేలం నియమనిబంధనల కొరకు బ్రాంచి మేనేజర్లను సంప్రదించవలెను. **వేలం తేది.07.02.2025 సా॥4.30 గం॥లకు**

తేది: 01.02.2025 సం/- చీఫ్ మేనేజర్, రీజనల్ ఆఫీస్, అనంతపురము

# బ్రిటీష్ వారి అరాచకాలకు ఎదురు నిలబడ్డ ధీరుడు వడ్డే ఓబన్న

- నేటి తరం యువత ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి
- పేరూరులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పరిటాల సునీత


వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంఎల్ఏ సునీత



**రామగిరి, జనవరి 2 ప్రభాతవార్త**

బ్రిటీస్ వారి ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరులో తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు వడ్డెర కులస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ఊరేగింపు చేపట్టారు. వడ్డే మహిళలతోపాటు ఎమ్మెల్యే సునీత కూడా కళశం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ తర్వాత రేనాటి యోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహం వద్ద శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటీస్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం పని చేశారన్నారు. బ్రిటీష్ వారితో జరిపిన పోరాటంలో 39 ఏళ్ల వయసులో వీర మరణం పొందారన్నారు. ఇంతటి గొప్ప నాయకత్వ, పోరాట పటిమ ఉన్న వడ్డే ఓబన్న గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నేటితరం యువత ఇలాంటి గొప్ప వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధుని విగ్రహాన్ని పేరూరులో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విగ్రహ ఏర్పాటులో దాతలను, నిర్వాహకులను ఆమె అభినందించారు. వడ్డెర్లకు మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యం కల్పించింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. వడ్డెర ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది. ఈ ప్రభుత్వమేనన్నారు. వడ్డెర రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

# అర్బన్‌లో మైనార్టీ చూపు.. తెలుగుదేశం పార్టీ వైపు

- టిడిపి మైనార్టీ నాయుడు జకీవుల్లా ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సమక్షంలో టిడిపిలోకి మైనార్టీల చేరికలు


టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు


ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసిపితోపాటు ఇతర పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా అనంతపురం నగరంలోని 40వ డివిజన్‌కి చెందిన మైనార్టీలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లా ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నగరంలోని రహమత్ ఫంక్షన్ హాల్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. 40వ డివిజన్‌కి చెందిన అమ్మ ఫౌండేషన్ అధినేత రియాజ్ 400 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసే తాము పార్టీలోకి వచ్చామన్నారు. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద ఎత్తున మైనార్టీలు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. యువగళం పాదయాత్రలోనే నారాలోకేష్ మైనార్టీల సమస్యలు తెలుసుకున్నారని అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. గతంలో వైసిపి వెంట నడిచిన మైనార్టీలు కూడా ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర కార్యదర్శి ముక్తియార్, టిడిపి నాయకుడు శింగనమల రవీంద్రనాయుడు, చౌదయ్య, రాయల్ మధు, అమ్మ ఆర్గనైజేషన్ సభ్యులు షేక్ష, నాయకులు ముక్తియార్, అనిల్, జాకీర్, ప్రవీన్, ఇబ్రహీం, దాదు, హర్ష, మదీన, షఫీ, జిలాన్, యాశీన్, ఇర్షాద్, గౌరి, లతీఫ్, సాయి, యుగంధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 16న నిరుద్యోగులకు జాబ్ మేళా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి (ఫైల్ ఫోటో)

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కోసం భారీ ఉద్యోగ మేల నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 16న పుట్టపర్తి టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వివిధ కంపెనీల ప్రతినిధులు 50 వరకు పాల్గొంటారన్నారు. ఈ 50 కంపెనీలలో సుమారు 2000 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10,ఇంటర్,ఏదైనా డిగ్రీ కల వారందరూ అర్హులన్నారు. ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుకు విద్య సర్టిఫికెట్, ఆధార్, తదితర ధ్రువీకరణ పత్రాలు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలకు 9676739851, 9347860852 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

# కూటమి హామీల అమలు కోసం పోరాడుదాం

- ప్రభుత్వ వైఫల్యాలను యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



యువజన విభాగం సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుదామని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం నేతలకు సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపిలో యువజన విభాగం సైన్యంలా పని చేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకాన్ని అందించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను యువజన విభాగం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. అధికార పార్టీ నేతల బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడవద్దని, ఏ ఒక్కరికీ సమస్య ఎదురైనా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గత వైసిపి పాలనకు, కూటమి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. ఫిబ్రవరి 5న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న ఫీజు పోరు కార్యక్రమానికి యువతను పెద్ద ఎత్తున సమీకరించాలని నేతలకు సూచించారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్ర మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కువగా నష్టపోయింది యువతే అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక నారాలోకేష్‌కు తప్పా ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఫీజు పోరుకు విజయవంతానికి యువజన విభాగం ముందుండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం పలు నియోజకవర్గాల అధ్యక్షులతోపాటు నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు సర్వం సిద్ధం

- పరిశీలించిన డిఆర్‌ఓ, ఎస్.పి.


సిద్ధమైన కౌన్సిల్ హాల్


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ రత్న

**హిందూపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. మూడు రోజులుగా పెనుగొండ వద్ద రిసార్ట్ లో క్యాంప్ లో ఉన్న టిడిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెళ్లి బాలకృష్ణ తో కలిసి 10:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం చేరుకుంటారు. ఎన్నిక ప్రక్రియ ఉదయం 11 గంటలకు ప్రారంభమై 10 నిమిషాల్లో ముగియనుంది. మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ఓటింగ్ లో పాల్గొనే సభ్యుల కోసం ప్రత్యేకంగా ఆసనాలు సిద్ధం చేశారు. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు డిఆర్ఓ విజయసారథి, ఆర్ డి ఓ ఆనంద్ ఇక్కడికి చేరుకుని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా ఎస్పి రత్న మున్సిపల్ కార్యాలయం వచ్చారు. ఎన్నిక సందర్భంగా చేయాల్సిన భద్రతా ఏర్పాట్లపై పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# విప్ ధిక్కరిస్తే కౌన్సిలర్ పదవి కోల్పోతారు

- వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ


మీడియాతో మాట్లాడుతున్న ఉషశ్రీ


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరుగుతున్నందున వైఎస్ఆర్ పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లకు విప్ జారీ చేశామని, ధిక్కరించిన వారు కౌన్సిలర్ పదవిని కోల్పోతారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ హెచ్చరించారు. ఆదివారం ఆపార్టీ నియోజకవర్గఇన్చార్జి దీపికవేణురెడ్డి కార్యాలయం లో ఆమెమీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్ని పార్టీలు అనుసరించాల్సిందేనని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే వారు అనర్హత వేటుకు గురవుతారని కేరళ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును ఆమె వివరించారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో తెలుగుదేశం పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తుందని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి, వైస్ చైర్మన్ జేబిఉల్లా, వైఎస్ఆర్సిపి కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. 5న ఫీజు పోరు పోస్టర్లు విడుదల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇంతవరకు ఇవ్వకుండా మోసం చేసిందని, దీని నిరసిస్తూ ఈనెల 5న జిల్లా కలెక్టరేట్లలో ఆందోళన, వినతిపత్రం అందించే కార్యక్రమం చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తెలిపారు. దీనికి సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఈ ఆందోళన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

# కరుగుతున్న కొండలు.... పెరుగుతున్న మట్టి మాఫియా

- యథేచ్ఛగా సాగుతున్న మట్టి రవాణా పట్టించుకోని అధికారులు - ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- కంబదూరు మండలంలో చెలరేగిపోతున్న ఇసుక ,మట్టి మాఫియా - ఆవాసాలను కోల్పోతున్న వన్యప్రాణులు



మట్టి మాఫియా కొండను త్రవ్విన దృశ్యం

**కంబదూరు , ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

కంబదూరు మండలంలో మట్టి, ఇసుక మాఫియా అక్రమ రవణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది . మండల కేంద్రంలో మట్టి మాఫియా దాటికి కస్తూరిబా గాంధీ పాఠశాల రోడ్డు సమీపంలో ఉన్న కొండ కరిగిపోతుంది. కొంతమంది అక్రమార్కులు అక్రమ సంపాదనే ధ్యేయంగా కొండలు గుట్టలపై గద్దల వాలడంతో ప్రకృతి సంపద అంతరించిపోతుంది. జెసిబీ ఇతర యంత్రాలతో సిద్ధల గవ్వ కొండ చుట్టూ అక్రమంగా త్రవ్వకాలు చేపట్టడం వల్ల వన్యప్రాణులు గూడును కోల్పోతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ మైనింగ్ ,రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తుండటంతో అక్రమార్కుల అక్రమ రవాణాపై పులువురు ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా కొండలు ,గుట్టలు నుంచి మట్టిని తోలుకోవడానికి అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించాలి. ఇందులో ప్రభుత్వ పనులకు సంబంధించి కొంత మినహాయింపు ఉంటుంది. అయితే ప్రైవేట్ వ్యక్తులు మట్టిని తరలించేందుకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు పొందాలి. ఇందుకు విరుద్ధంగా అక్రమార్కులు మట్టిని యథేచ్ఛగా తరలిస్తూ కాసులు సంపాదిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.మట్టి మాఫియా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఇక ఇసుక మాఫియా గూర్చి చెప్పనక్కర్లేదు. రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా ట్రాక్టర్ల సహాయంతో ఇసుకను రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# యాడికి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమంలోని దృశ్యాలు



# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ను సద్వినియోగం చేసుకోండి.

- అర్హులైన వారందరికీ ఈ పథకం అందజేస్తాం.
- అగంతకులు మాటలు నమ్మి మోసపోకండి.
- రుద్రంపేట పంచాయతీలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి.
- అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.


అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :**

అనంత అర్బన్ నియోజవర్గం 50 డివిజన్ తో పాటు నాలుగు పంచాయతీలోని అర్హులైన వారందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాలను అందజేస్తామని కావున ప్రజలు ఎవరు ఆగంతుకుల మాటలు నమ్మి మోసపోవద్దని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో నివశిస్తూ పేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. ఆర్థికంగా వెనుకబడిన ఈ ఎస్ డబ్ల్యూ అల్ప ఆదాయ యల్ ఐ జి మధ్య తరగతి,యమ్ ఐ జి కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కేంద్రం "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన"ను ప్రారంభించారు. ఇప్పుడు ఈ పథకం రెండో దశ పీఎంఏవై 2.0ని ప్రారంభించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివశించే వారు ఇది మంచి అవకాశం. బెనిఫియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్ కింద సొంత స్థలంలో 45 చదరపు మీటర్ల వరకు ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.2.25 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుంది. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా ప్రకటిస్తుందన్నారు. 3లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వారికి ఇది ఉపయోగపడనుంది. అఫర్డబుల్ హౌసింగ్ ఇన్ పార్టనర్‌షిప్ స్కీమ్ కింద ప్రైవేట్ లేదా ప్రభుత్వ స్థాయిలో హౌసింగ్ ప్రాజెక్టులు నిర్మిస్తారని,ఇక్కడ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2.25 లక్షలు, రాష్ట్రం నుంచి రూ.50 వేలు అందుతాయాన్నారు. కావున అర్హత గల వారు మీ పరిధిలోని సచివాలయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.వీ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడమైనది. కావున సోమవారం అనంత అర్బన్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు వారి డివిజన్ల పరిధిలోగల అర్హత కలిగిన ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకొని వారి పరిధిలోని సచివాలయంలో వార్డు సెక్రటరీలకు అందజేయవలేనని తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని ఆయన కోరారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కోసం సచివాలయాలలో ఈ క్రింది పత్రాలు రేషన్ కార్డు జిరాక్స్,భార్య, భర్త ఆధార్ కార్డులు జిరాక్స్ లు,భార్య బ్యాంకు అకౌంట్ జిరాక్స్,స్థలము యొక్క పట్టా జిరాక్స్,కులధ్రువీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము అందజేయాలని ఆయన తెలిపారు.